ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలలో 2020 – 21 విద్యా సంవత్సరములో

6 వ తరగతిలోనికి ప్రవేశము కొరకు ప్రకటన

నోటిఫికేషన్

తేది: 03-07-2020

ఆంధ్రప్రదేశ్ లోని 164 మోడల్ స్కూల్స్ (ఆదర్శ పాఠశాలల)లో 2020–2021 విద్యా సంవత్సరమునకు '6 ' వ తరగతి లో విద్యార్థులను లాటరీ ద్వారా . చేర్చుకొనుటకై ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ఆదర్శ పాఠశాలలో బోధనామాధ్యమము ఆంగ్లములోనే ఉండును. ఈ పాఠశాలలో విద్యనభ్యసించుటకు ఎటువంటి ఫీజులు వసూలు చేయబడవు.

**ప్రవేశ అర్హతలు : -**

**1) వయస్సు**: ఒ.సి., బి.సి. (OC,BC) కులాలకు చెందిన విద్యార్థులు 01-09-2008 మరియ 31–08-2010 మధ్య పుట్టి ఉండాలి. యస్.సి., యస్.టి. (SC,ST) కులాలకు చెందిన విద్యార్థులు 01-09-2006 మరియు 31–08 –2010 మధ్య పుట్టి ఉండాలి.

2) సంబంధిత జిల్లాలలో ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలలో నిరవధికంగా 2018-19 మరియు 2019-20 విద్యా సంవత్సరములు చదివి ఉండాలి. 2019-20 విద్యా సంవత్సరములో 5 వ తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత పొంది ఉండాలి.

3) దరఖాస్తు చేయడానికి ముందుగా వివరాలతో కూడిన సమాచార పత్రము కొరకు www.cse.ap.gov.in/apms.ap.gov.in చూడగలరు.

దరఖాస్తు చేయు విధానము: అభ్యర్థులు పై అర్హత పరిశీలించి సంతృప్తి చెందిన తర్వాత తేది. 06-07-2020 నుండి 25.07.2020 వరకు net banking/credit/debit card లను ఉపయోగించి gate way ద్వార అప్లికేషన్ రుసుము చెల్లించిన తరువాత వారికి ఒక జనరల్ నెంబరు కేటాయించబడును. ఆ జనరల్ నెంబరు ఆధారముగా ఏదేని ఇంటర్ నెట్ కేంద్రములో www.cse.ap.gov.in/apms.ap.gov.in (Online లో ) దరఖాస్తు చేసుకొనవలయును.

4) దరఖాస్తు చేయడానికి రుసుము : OC మరియు BC లకు : రూ. 100/- (అక్షరాల 100/- రూపాయలు మాత్రమే)

SC మరియు ST లకు : రూ. 50/- (అక్షరాల 50/- రూపాయలు మాత్రమే)

5) ప్రవేశములు లాటరి ద్వారా రిజర్వేషన్ రూల్స్ ప్రకారము ఇవ్వబడును. ఇతర వివరములకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ను గాని లేక సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారిని/ మండల విద్యాశాఖాధికారిని సంప్రదించగలరు.

వాడ్రేవు చినవీరభద్రుడు

పాఠశాల విద్యా కమీషనరు.

ఆం.ప్ర. ఆదర్శ పాఠశాలలు, ఇబ్రహీంపట్నం,అమరావతి.

\\ నకలు ధ్రువీకరణ \\

3/7/2020.

డిప్యూటీ డైరెక్టర్